క్లుప్తంగా

జగనన్న బడుగు వికాసం పథకం మంజూరు



ఎంపీ నందిగం సురేష్‌తో లబ్ధిదారుడు ఇసాక్

పర్చూరు: ఎంపీ నందిగం సురేష్ సహకారం, కెనరా బ్యాంకు ఆర్థిక సహకారంతో లబ్ధిదారుడు బడుగు ఇస్సాక్‌కు కారు మంజూరు చేశారు. జగనన్న వైఎస్సార్ బడుగు వికాసం పథకం ద్వారా పర్చూరు మండలం బోడవాడ గ్రామానికి చెందిన కురాకుల ఇస్సాక్‌బాబు రుణం కోసం ఎంపీని సంప్రదించగా బ్యాంకుతో మాట్లాడి కారును మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఇస్సాక్ ప్రభుత్వానికి, ఎంపీ సురేష్‌కి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్సై

కారంచేడు: ఈ నెల 13వ తేదీన జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ వెంకటరత్నం అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రం కారంచేడు యార్లగడ్డ నాయుడమ్మ ఓరియంటెడ్ ఉన్నత పాఠశాలలో జరిగే ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. పాఠశాలలో పట్టభద్రుల ఓట్లు 896, ఉపాధ్యాయుల ఓట్లు 50 ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ అనిత, వీఆర్‌ఓలు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం సాల్మన్

చీరాల అర్బన్: ఉపాధ్యాయులులే కాక తల్లిదండ్రులు కూడా పిల్లలపై బాధ్యతతో మెలిగితే విద్యార్థులు చదువులో రాణిస్తారని హెచ్‌ఎం బి.సాల్మన్‌రాజు అన్నారు. శనివారం పేరాలలోని ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్‌లో పదోతరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. రెండేళ్లు కరోనా వల్ల విద్యార్థులు చదువులో వెనుకబడిన కారణంగా రాబోవు రోజుల్లో వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలలో చైతన్యం తీసుకురావడానికి తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. పీఎంసీ సభ్యులు తాడివలస దేవరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతిరోజు పిల్లలను పాఠశాలకు పంపించాలన్నారు. అనంతరం సబ్జెక్టుల వారీగా మెళుకువలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



మేదరమెట్ల: నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలని మేదరమెట్ల ఎస్సై శివకుమార్ అన్నారు. శనివారం కొరిశపాడు మండలంలోని బొడ్డువానిపాలెం సమీపంలోని అద్దంకి రోడ్డులో నోయాక్సిడెంట్ డే సందర్భంగా వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారికి, లైసెన్సులు లేనివారికి మొత్తం 40 మందిపై కేసులు నమోదు చేశామని, వీరి నుంచి రూ.5400 వేలు జరిమానా వసూలు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గృహ లక్ష్యాల బాధ్యత అధికారులదే

బల్లికురవ: ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా జగనన్న కాలనీలు, సొంత స్థలాలకు మంజూరు చేసిన పక్కా ఇళ్లను గ్రామాల వారీగా పూర్తి చేయించాల్సిన బాధ్యత వలంటీర్లు, సచివాలయ సిబ్బందేనని తహసీల్దార్ పీ. సీతారత్నం, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ కోరారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా నక్కబొక్కలపాడు గ్రామంలోని జగనన్న కాలనీ లబ్ధిదారులతో మాట్లాడారు. కాలనీకి 31 గృహాలు మంజూరు కాగా ఇంకా 18 మంది నిర్మాణ పనులు చేపట్టకపోవటంపై అసహనం వ్యక్తం చేశారు. ఈవోఆర్డీ జీ. సీతామహాలక్ష్మీ, గృహనిర్మాణ సంస్థ ఏఈ దుర్గా రమేష్, ఏపీఎం సురేంద్రబాబు పాల్గొన్నారు.



చీరాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వసతులు కల్పిస్తున్న ఏఈఆర్వో ప్రభాకరరావు

పూర్తైన ప్రచార పర్వం.. మిగిలిన పోలింగ్

- ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- ఉత్సాహంగా ఉన్న వైఎస్సార్ సీపీ అభ్యర్థులు
- 13న తుది పోలింగ్

చీరాల టౌన్: ఎమ్మెల్సీ ఎన్నికలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికల్లో అధికార వైఎస్సార్ సీపీ అభ్యర్థులు తమ ప్రచారాలు విస్తృతంగా చేశారు. ప్రతిపక్ష టీడీపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారాలను మమ అనిపించారు. చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ ఇన్‌చార్జిలు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, వివిధ హోదాలు కలిగిన నాయకులు విస్తృతంగా ప్రచార పర్వాన్ని చేపట్టి ప్రతి ఓటరును కలిసి వైఎస్సార్ సీపీకి మద్దతు ఇచ్చి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. గత కొన్ని రోజులుగా వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు చేస్తున్న ప్రచారాలు శనివారం సాయంత్రంతో ముగిశాయి. సోమవారం జరగనున్న ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామని ఏఆర్వో, చీరాల ఆర్డీవో పీ.సరోజిని పేర్కొన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాల తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అలానే చీరాల పురపాలక సంఘంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలైన ఎస్ఆర్ అండ్ పీఎం హైస్కూల్, ప్రభుత్వ మహిళా కళాశాలలోని కేంద్రాల్లో అన్నీ వసతులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాలకు పట్టభద్రుల నియోజకవర్గానికి డివిజన్‌లో 26,349 మంది ఓటు హక్కు పొందారన్నారు. వీరిలో పురుష ఓటర్లు 17,626, మహిళా ఓటర్లు 8723 మంది ఉన్నారన్నారు. అలానే ఉపాధ్యాయ ఎన్నికల్లో డివిజన్‌లో 1789 మంది టీచర్లు ఓటు హక్కు పొందారన్నారు. వీరిలో పురుష టీచర్లు 1094, మహిళా టీచర్లు 695 మంది ఉన్నారన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు డివిజన్‌లోని 13 మండలాల్లో 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో పట్టభద్రుల ఎన్నికలకు 27 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎన్నికలకు 13 పోలింగ్ కేంద్రాలు ఎంపిక చేసి ఎన్నికలకు సిద్ధం చేశామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు స్లిప్పులను మున్సిపాలిటీలోని వార్డులు, గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరిగి పంపిణీ పూర్తి చేశామన్నారు.

డివిజన్‌లో మొత్తం	
పట్టభద్రుల ఓటర్లు	26,349
పురుషులు	17,626
మహిళలు	8723
ఉపాధ్యాయ	
ఓటర్లు మొత్తం	1789
పురుష టీచర్లు	1094
మహిళా టీచర్లు	695

ఇవి గుర్తించుకోవాలి..

సోమవారం ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కుకలిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు విధిగా ఓటరు స్లిప్పుతో వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు విధిగా ప్రభత్వ గుర్తింపు పొందిన ఫొటోతో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు, కార్మికశాఖ గుర్తింపు కార్డులతో వచ్చి స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యాలు, మంచినీరు, టెంట్లు, ప్రాథమిక వైద్య సేవలకోసం వైద్య సిబ్బంది, పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద బారీకేడ్లు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంపులు ఏర్పాటు చేసినట్లు ఏఈఆర్వో, తహసీల్దార్ ప్రభాకరరావు తెలిపారు.

నవధాన్యాల సాగుతో భూసారం పెంపు



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

పర్చూరు: ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు సిబ్బంది నూతలపాడు గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ సలహాదారు సీహెచ్ అప్పారావు మాట్లాడుతూ ప్రధాన పంటలైన శనగ, పత్తి, మొక్కజొన్న, మిరప పంటల ఉత్పత్తులు పూర్తయిన తరువాత పొలాన్ని వేసవిలో ఖాళీగా ఉంచకుండా ఆ పొలంలో నవధాన్యాల విత్తును గుళికలుగా చేసుకొని పొలంలో చల్లుకోవాలని చెప్పారు. మొదటి వర్షాలు పడినప్పుడు నవధాన్యాలు మొలకెత్తి పైరు పెరిగి వేసవిలో భూతాపాన్ని తగ్గించడమే కాకుండా సారవంతంగా మార్చుతుందని పేర్కొన్నారు. ప్రధాన పంటకు రసాయనాల ఖర్చులు, చీడపీడలు, తెగుళ్ల, పురుగు ఉధృతి కూడా తగ్గుతుందన్నారు. విత్తిన గుళికలు తయారు చేసే పద్ధతిని రైతుల సమక్షంలో చేసి అవి ఎలా ఉపయోగించాలో చూపారు. రైతులు ఎకరాకు 15 కేజీలు నవధాన్యాలను తీసుకొని ముందుగానే పట్టమీద విత్తనాలు పోసి బీజామృతంతో విత్తనశుద్ధి చేసి తరువాత బంకమట్టి, ఘన జీవామృతం, బూడిద వేస్తూ నీరు చల్లుతూ గోనె పట్టను కదుపుతూ విత్తనాలను గుళికలుగా తయారు చేసుకోవాలని తెలిపారు. వాటిని ఆరు నెలలు వరకు నిల్వ చేసుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ కే చిన్నయ్య, వైస్ ప్రెసిడెంట్ బ్రహ్మారెడ్డి, ఐసీఆర్‌పీ, రైతులు హాజరయ్యారు.

డీవార్మింగ్ పకడ్బందీగా పూర్తిచేయాలి

బల్లికురవ: ప్రభుత్వం నులిపురుగుల నివారణకు మంగళవారం చేపట్టిన డీవార్మింగ్‌ను ఉపాధ్యాయులు పకడ్బందీగా పూర్తిచేయాలని ఎంఈవో బీ. వీరరాఘవయ్య ఆదేశించారు. శనివారం స్థానిక ఎంఆర్‌సీలో మండలంలోని 48 పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. 1 నుంచి 19 సంవత్సరాలోపు విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో ఆల్బెండజోల్ మాత్ర ఒక్కటిని మింగించాలని చెప్పారు. మండలంలోని పాఠశాలలో చదువుతున్న సుమారు 7 వేల మంది విద్యార్థులకు వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా మాత్రలు మింగేంచుందుకు అందజేశారన్నారు. ప్రతి విద్యార్థి చేత మాత్రలు మింగేంచే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంఈవో అన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి



స్థానిక నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



ఎన్నికల ప్రచార పత్రాలు అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

- శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య
- చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: ఎమ్మెల్సీ ఎన్నికలు సమయంలో దగ్గర పడటంతో నియోజకవర్గంలో ప్రచారం జోరందుకుంది. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్, పార్టీ ముఖ్య నాయకులు రూరల్ మండలం, వేటపాలెం మండలం, మున్సిపాలిటీ పరిధిలో ప్రచారాన్ని విస్తృతంగా చేస్తున్నారు. శనివారం మండలంలోని ఈపూరుపాలెం గ్రామంలో పర్యటించిన కరణం వెంకటేష్ పట్టభద్రుల ఓటర్లను స్వయంగా కలిసి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వెంకాట్రావు, గోలి అంజలిదేవి, మండల జెడ్పీటీసీ ఆకురాతి పద్మిని, జి.సుందరరామయ్య, పాలపర్తి నాగేశ్వరరావు, గంజి వెంకటేశ్వర్లు, గంజి ప్రసాద్‌లతో మాట్లాడారు. మొదటి ప్రాధాన్యత ఓటును ఎమ్మెల్సీ ఎన్నికలలో పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిలను గెలిపించాలని కోరారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బీ కేశవులు, శీలం వెంకటేశ్వరమ్మ, ఆంజనేయులు, బిట్రా శ్రీను, దేవరపల్లి కుమార్‌బాబు, జి.సుధాకర్, గట్టు రామ్మోహన్‌రావు, షేక్ మస్తాన్, బుర్ల మురళి, బుర్ల సాంబశివరావు, కె.శ్రీధర్, బుర్ల శివ పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: వైఎస్సార్ సీపీ పట్టభద్రుల, ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అద్దంకిలోని పట్టణ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఓటర్లకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అద్దంకి మున్సిపల్ చైర్మన్ పద్మేష్, కౌనిలర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

పార్టీ అభ్యర్థుల విజయానికి పనిచేద్దాం..

కారంచేడు/చినగంజాం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు శ్యాంప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డిలను గెలిపించుకొనేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని కారంచేడు మండల వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు అన్నారు. మండల కేంద్రమైన కారంచేడులో విస్తృతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓటర్లను కలసి అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సుబ్బరాయుడు, నూతలపాటి జోనేష్, షేక్ మీరావలీ, టీ చింపిరమ్మ, పొదర్తి వెంకటేశ్వర్లు, వెంకటరత్నం పాల్గొన్నారు.

➤ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిల గెలుపుకోసం చినగంజాం మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం మండల జేసీఎస్ కన్వీనర్ కోమట్ల శివరామరెడ్డి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాజుబాంగారు పాలెం పంచాయతీ పరిధిలో గ్రామ కన్వీనర్ కుక్కల వెంకట రమణారెడ్డి, మండల బీసీ సెల్ కన్వీనర్ వీవీఆర్ ప్రసాద్, దేవరకొండ శ్రీను, బక్కారంగారెడ్డి, రాజు శ్రీనివాసరెడ్డి, కుక్కల వెంకటేశ్వరరెడ్డి, ఆట్ల పోతురాజు, వాటంబేటీ బసవయ్య, మరపాల అంకిరెడ్డి, మీసాల సాలయ్య, కంసాని బాబులు, రాజు రత్నారెడ్డి, వాటుపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, మున్నంవారిపాలెం గ్రామంలో అక్కల రవీంద్రరెడ్డి, గ్రామ కాపులు శంకరరెడ్డి, నారపరెడ్డి, ఆట్ల సుబ్బరామరెడ్డి, బ్రహ్మారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మున్నం లక్ష్మణ్‌రెడ్డి, చినగంజాంలో ఆమంచి వెంకట సుబ్బారావు, పొదర్తి ప్రకాష్, పీ లక్ష్మీనారాయణ, ఎంవీ రామారావు, అహ్మద్, వీ బలరాం, రామయ్య, ఆరిఫ్, ఏ శ్రీనివాసరావు, పీ సుభాని, ఎస్‌కే సుభాని, శ్రీరామకృష్ణ, దానియేలు, అంకయ్య పాల్గొన్నారు.

➤ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాదరెడ్డికి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇంకొల్లు మండల వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. శనివారం రాత్రి మండలంలోని ఇంకొల్లు శివబ్రహ్మం కాలనీలో వారు పట్టభద్రుల ఇంటింటికి తిరిగి శ్యాంప్రసాదరెడ్డికి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు, బీ వెంకట సుబ్బారావు, మస్తాన్‌వలి, చక్రవర్తి, సతీష్, బ్రహ్మయ్య, వినీత్, సత్యనారాయణ, సలీం, వాసు పాల్గొన్నారు.



కారంచేడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు



శ్యాంప్రసాద్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు



ఉప్పటూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



ఇంకొల్లులో కరపత్రం అందిస్తున్న నాయకులు

పర్చూరు: పర్చూరు మండలంలోని ఉప్పుటూరు, వీరన్నపాలెం గ్రామాల్లో మండల కన్వీనర్ కటారి అప్పారావు, సంగీత నృత్య అకాడెమీ డైరక్టర్ యద్దనపూడి హరిప్రసాద్, ఎంపీటీసీ షేక్ కరిముల్లా, సర్పంచ్ తిరుమలేశ్వరరావు, నాయకులు ఎస్ వెంకటరావు, మూలం రాజు, కుమార్‌స్వామి, ఉప సర్పంచ్ గాదె సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

యద్దనపూడి: మండల కేంద్రం యద్దనపూడిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే ప్రమీలా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 24వ తేదీన ఉదయం 10 గంటలకు 5వ తగతికి, ఇంటర్మీడియెట్‌కు మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 24వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 97045 50095 నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

అగ్ని బాధితురాలికి అండగా ఉంటాం

అద్దంకి రూరల్: అద్దంకిలోని బత్తులవారిపాలెం ఎస్సీ కాలనీలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు బడ్డీ బంకును తగులబెట్టిన ఘటనలో బాధితురాలను శనివారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్‌బాబు పరామర్శించి అండగా ఉంటామన్నారు. దీనిలో భాగంగా అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో సీఐ రోశయ్యకు ఫిర్యాదు చేయించారు. ఆలాగే తాహసీల్దార్ జీవి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు. సుమారు రూ. 50 వేలు నష్టం జరిగిందని బాధితురాలు తెలిపింది.

22న ములాయంసింగ్ యాదవ్ విగ్రహావిష్కరణ

చీరాల: ఉద్యమనేత, బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ విగ్రహ ఆవిష్కరణ ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో విగ్రహ ఆవిష్కరణ వాయిదా పడిందని, ఈనెల 21వ తేదీతో కోడ్ తొలిగిపోతుందన్నారు. 22న ములాయం సింగ్ యాదవ్ విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో భవానీ థియేటర్ సమీపంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పాకల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

139 మద్యం బాటిళ్లు స్వాధీనం

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో శుక్రవారం రాత్రి నిర్వహించిన దాడిలో బలరాం కాలనీలోని ఓఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 139 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పర్చూరు సెబ్ సీఐ యశోదరాదేవి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల మేరకు.. కాలనీలోని పూర్ణ అనే వ్యక్తి అద్దెకు ఉండే నివాసంలో అతని తమ్ముడు మేకల శ్రీను అక్రమంగా మద్యం బాటిళ్లను నిల్వ ఉంచాడనే సమాచారంతో సీఐ తమ సిబ్బందితో కలిసి శ్రీనును అదుపులోనికి తీసుకొని బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా ఆ బాటిళ్ల అదే కాలనీకి చెందిన బీ కళ్యాణ్ యద్దనపూడి మండలం అనంతవరం గ్రామ మద్యం దుకాణంలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ సరుకు తన వద్దకు చేర్చి దాచమని చెప్పినట్లు శ్రీను అధికారులకు తెలిపాడు. ఈక్రమంలో పరారీలో ఉన్న అసలు నిందితుడు కళ్యాణ్, శ్రీనులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

శివాలయానికి వెండి ధారాపాత్ర అందజేత



వెండి ధారాపాత్రను అందజేస్తున్న దాతలు

చినగంజాం: స్థానిక రామకోటేశ్వరాలయంలో శివలింగంపై సన్నటి ధారతో అభిషేకించే వెండి ధారాపాత్రను దాతలు శనివారం అందించారు. చినగంజాం గ్రామానికి చెందిన దాతలు పల్లపోలు శివ కళ్యాణి, శ్రీనుల కుమార్తెలు గౌతమి నాయుడు, భావనా నాయుడులు సుమారు రూ.1.50 లక్షలు విలువ చేసే 1 కేజీ 850 గ్రాముల బరువు కలిగిన పాత్రను ఆలయంలో శివునికి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బహూకరించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకుడు శంకరమంచి హనుమంతరావు ధారా పాత్రను అందుకొని స్వామికి అభిషేకాలు, పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వామివారికి అలంకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు టీ రాజేశ్వరి, జయరావు, నున్నా హరినాథ్, పల్లపోలు శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు పీ హరిబాబు, సులోచన దంపతులు, వీ రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, పీ కృష్ణమూర్తి, పీ నాగేశ్వరరావు, టీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వల్లాపల్లి ఎంపీటీసీ స్థానానికి నోటిఫికేషన్

బల్లికురవ: మండలంలోని వల్లాపల్లి ప్రాదేశికకు ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాదేశికలోని ఎంపీటీసీ పల్లె రవిప్రసాద్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా ఎన్నికల నిర్వహించేందుకు పబ్లికేషన్ విడుదల చేసినట్లు చెప్పారు.

ఎన్జీవోల సేవలు అభినందనీయం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చీరాల టౌన్: గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల ఆరోగ్యంపై స్వచ్ఛంద సేవా సంస్థలు శ్రద్ధ తీసుకుని ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అన్నారు. శనివారం మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయతీలో చీరాల పీపుల్స్ ట్రామా హాస్పిటల్, తెనాలి కిమ్స్ హాస్పిటల్ సహకారంతో నెక్స్ జనరేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కార్పొరేషన్ చైర్మన్ సురేంద్రతో పాటు రిటైర్డ్ డీఎస్పీ కె.రాజ్ వినయ్‌కుమార్‌లు ప్రారంభించారు. 300 మందికి ఉచితంగా ప్రముఖ వైద్యులు సాంబశివరావు, షేక్ నాగూర్‌బాషా, సురేష్‌లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బట్ట మోహనరావు, శివరామకృష్ణ, సుమన్‌రాజ్ తదితరులు ఉన్నారు.

పంట దిగుబడి ప్రయోగాలతో మేలు



వేరుశనగ కాయలు తూకం వేస్తున్న ఏవో కాశీవిశ్వనాథ్

వేటపాలెం: పంట కోత ప్రయోగాలతో రైతులకు మేలు కలుగుతుందని ఏఓ ఐ కాశీవిశ్వనాథ్ తెలిపారు. మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం సచివాలయం-2 పరిధిలోని వేరుశగ పొలంలో పంట కోత ప్రయోగం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంటకోత ప్రయోగాల వలన రైతు సరాసరి దిగుబడి, గ్రామ సరాసరి దిగుబడి, రాష్ట్ర సరాసరి దిగుబడి అంచనా వేయటకు ఉపయోగ పడుతుందని తెలిపారు. ఉచిత బీమా, ఈ-క్రాప్‌కి అనుసంధానంగా ఉంటుందన్నారు. పంటలు సాగు చేసే రైతులందరూ తమ పంటలను ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

పర్చూరు: వైఎస్సార్ సీపీ ఆవిర్భవించి 12 వసంతాలు పూర్తి చేసుకొని 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పర్చూరులోని నూతన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటలకు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పిస్తారని ఆపార్టీ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. కావున నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.